GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 25-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రాజకీయాలకు తావు లేకుండా గ్రామాలు అభివృద్ధి జరగాలి





- చిన్న పంచాయతీలకు 5లక్షలు,ద
- మేజర్ పంచాయతీలకు 10 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులు.
- వివక్ష చూపితే అభివృద్ధికి ఆటంకం.
- దేశంలోనే కొడంగల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం.

- సర్పంచుల సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి.

మెయిన్ పేజీ 5లో

# బీఆర్ఎస్‌ను మొలకెత్తనియ్య అన్నా రేవంత్ రెడ్డి గుండెల్లోంచి 4 వేల మంది సర్పంచులు

- స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన వారికి ఆత్మీయ సన్మానం
- భారీగా నూతన  సర్పంచుల, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్లు
- భారీగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- సర్పంచి ఎన్నికల్లో కాలుకు బలపం కట్టుకొని తిరిగిన కాంగ్రెస్ సగం సీట్లు గెలువలేదు
- 2028 తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే అని జోస్యం చెప్పారు
- మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి పేర్లు రాసి పెట్టుకోండని వ్యాఖ్య
- ఓడిపోయిన సర్పంచి అభ్యర్థులు అధైర్య పడొద్దు మీకు భవిష్యత్ ఉంటదని స్పష్టం
- పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

2 లో



# బీఆర్ఎస్‌ను మొలకెత్తనియ్య అన్నా రేవంత్ రెడ్డి గుండెల్లోంచి 4 వేల మంది సర్పంచులు





**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 24:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ సర్పంచుల, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి మాజి మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సర్పంచి ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలుకు బలపం కట్టుకొని తిరగడం ఎప్పుడు జరగలేదని హెద్దేవా చేశారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి ఊరు ఊరు తిరిగి ప్రచారం చేసాడని అన్నారు. ఎక్కడైనా అధికారంలో ఉన్న పార్టీ 90 శాతం స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తుందని అన్నారు. కానీ 6000 కాంగ్రెస్ గెలుస్తే 4000 బీఆర్ఎస్ గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డబ్బు, గుండాయిజం, మద్యం, పోలీసులు అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ 40 శాతం గెలిచి నిలిచిందని అన్నారు. రేవంత్ రెడ్డిది మేకపోతు గాంబీర్యం అని హేళన చేశారు. గతంలో బీఆర్ఎస్ ను మొలకెత్తనియ్య అన్నాడు ఇవ్వాళా 4000 మంది సర్పంచులు రేవంత్ రెడ్డి గుండెల్లో నుండి మొలకెత్తినారని చమత్కరించారు. కాంగ్రెస్ వాళ్లకు భయం పట్టుకుందన్నారు. అందుకే కార్పొరేషన్ ఎన్నికలు పెట్టకుండా నామినెటే పద్ధతి తెస్తారంట అని విమర్శించారు. ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలు కూడా పెట్టడానికి భయపడే పరిస్థితి రేవంత్ రెడ్డిదని హెద్దేవా చేశారు. కేంద్రం నుండి వచ్చే డబ్బులు వందకు 85 రూపాయలు డైరెక్ట్ సర్పంచ్ అకౌంట్ లోనే పడుతాయని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామాలకు శాంక్షన్ అయ్యే డబ్బులతో మీ గ్రామాలను అభివృద్ధి చెయ్యండని నూతనంగా గెలిచిన సర్పంచులకు సూచించారు. ఎవ్వరికి భయపడాల్సిన పని లేదని దిశా నిర్దేశం చేశారు. ఒక రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే అని జోష్యం చెప్పారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టె ప్రతి ఒక్కరి పేర్లు రాసి పెట్టుకోండని అన్నారు. అందరి లెక్కలు తేలుద్దాం.. ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని ధైర్యం చెప్పారు. ఓడిపోయిన సర్పంచి అభ్యర్థులు అధైర్య పడొద్దు మీకు కచ్చితంగా భవిష్యత్ ఉంటదని అన్నారు. గెలిచిన వారికీ బాధ్యత ఉంటది. పార్టీ అందరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటదని అన్నారు. కాంగ్రెస్ పాలన అంత సగం సగం ఆగమాగం.. అన్నారు. రైతు బంధు అన్నారు, రెండు పంటలకు ఇచ్చారు, రెండు పంటలకు ఎగొట్టారని విమర్శించారు. బోనస్ బోగస్, బతకమ్మ చీరలు సగం సగం ఇచ్చారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అన్నారు.. మండలానికి ఒక్క ఊరు అన్నారు ఒక్కసారి ఇచ్చి బంద్ చేసారని విమర్శించారు. రాజీవ్ యువవికాసం అన్నారు.. వికసించక ముందే వాడిపోయిందని విమర్శించారు. కొత్త పథకాలు దేవుడెరుగు కెసిఆర్ తెచ్చిన పథకాలను బంద్ చేసారని మండిపడ్డారు. కల్యాణ లక్ష్మి తొ తులం బంగారం అన్నారు.. బంగారం ధర లక్ష అయ్యింది కానీ తులం మాత్రం రాలేదని హెద్దేవా చేశారు. కెసిఆర్ లగ్గానికి చెక్కు ఇస్తే ఈ రేవంత్ పాలనలో పిల్ల పుట్టాక చెక్కులు ఇచ్చే పరిస్థితి తెచ్చాడని అన్నారు. కల్యాణ లక్ష్మి కింద 900 కోట్లు బకాయిపడ్డదని అన్నారు. కెసిఆర్ హయాంలో బిసి, ఎస్సీ, ఎస్టీ పిల్లల చదువుల కోసం ఏడాదికి 2500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేసేదని అన్నారు. రేవంత్ వచ్చాక రూ. 9000 కోట్లు పెండింగ్ లో పెట్టి పిల్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి 10 శాతం రిజర్వేషన్ ఎస్టీలకు కెసిఆర్ ఇస్తే.. రేవంత్ రెడ్డి ఎస్టీలను మోసం చేసి ద్రోహం చేస్తున్నాడని విమర్శించారు. లంబాడాలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు ఈ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ఒక్క నర్సాపూర్ నియోజకవర్గ తండాలకే రోడ్ల కోసం 54 కోట్లను నాడు కెసిఆర్ మంజూరు చేసారని గుర్తు చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ.. సీఎం అయ్యేది మన కెసిఆర్ అని అన్నారు. వందల కోట్లు పెట్టి రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ఆడితే ప్రజలకు ఎం వస్తదని అన్నారు. నీతో తెలంగాణ ప్రజలు ఫుట్ బాల్ ఆడే రోజు తొందరలోనే ఉన్నదని రేవంత్ రెడ్డి ని ఉద్యేసించి హెచ్చరించారు.. అందాల పోటీ మీద, ఫుట్ బాల్ మ్యాచుల మీద ఉన్న ప్రేమ రైతులకు ఎరువుల సరఫరా మీద లేకపోవడం బాధాకరం అని అన్నారు. రైతులను యాప్ ల పేరుతో ఇబ్బంది పెడుతున్నారు. కెసిఆర్ హయాంలో ఏ యాప్ లేకుండనే సరఫరా చేసాము కదా ఇప్పుడు ఎందుకు ఇవన్నీ అని ప్రశ్నించారు. కెసిఆర్ హయాంలో రైతులకు 24గంటలు కరంటు ఇస్తే రేవంత్ హయాంలో 12 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదని, చెప్పేది 24 గంటలు ఇచ్చేది 12 గంటలు అని విమర్శించారు. రుణమాఫీ అంటిరి చెయ్యకపోతిరి.. అకౌంట్ లు ఎన్ పి అవుతున్నయి. సిబిల్ పడిపోతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ని నమ్మినందుకు ఇండ్లకు, పిల్లల చదువులకు లోన్లు రాకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేవుళ్ళ, గుడులు, చర్చిల మీద ఒట్టేయ్ రుణమాఫీ చేస్తా అని దేవుళ్ళనే మోసం వేసిన వాడికి ప్రజలను మోసం చెయ్యడం లెక్కన అని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, నూతన సర్పంచుల, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ఘనంగా శివరాంపల్లి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గండిపేట(క్రైం మిర్రర్):** స్నేహం ఎన్నటికీ వాడిపోని జ్ఞాపకం%ౌ% కాలం గడిచినా మరింత బలపడే బంధమని శివరాంపల్లి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996%-%97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. రంగారెడ్డి జిల్లా శాతంరాయ్ సమీపంలోని ఎల్.వి.ఎన్ గ్రీన్ అక్రెస్ ఫామ్ హౌస్‌లో నిర్వహించిన వారి ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆహ్లాదకరంగా సాగింది. దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేస్తూ రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పొందిన క్రమశిక్షణ, విలువలు, గురువుల శిక్షణే తమ జీవితాలకు బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు. అదే తమను నేడు సమాజంలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా చేసిందని పేర్కొంటూ, తమను తీర్చిదిద్దిన గురువుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అలాగే, స్నేహం అనేది అవసరాల కోసం పుట్టేది కాదని, అది మనసులను కలిపే పవిత్రమైన బంధమని అభిప్రాయపడ్డారు. ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య ఆత్మీయత ఏమాత్రం తగ్గలేదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనం కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, తమ పాఠశాల అభివృద్ధి, పేద విద్యార్థుల చదువులకు సహాయం అందించాలనే సామాజిక బాధ్యతను స్వీకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. చివరగా, ఈ కార్యక్రమం స్నేహానికి మరియు గురుభక్తికి ప్రతీకగా నిలిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 1996%-%97 బ్యాచ్‌కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# హైదర్షాకోట్‌లోని గౌతమ్ మాడల్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు సర్కిల్ సన్‌సిటీ హైదర్షాకోట్‌లోని గౌతమ్ మాడల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఏసుక్రీస్తు పుట్టుక గురించి వేసిన నాటిక అద్భుతంగా ప్రదర్శించారు. 9వ తరగతి విద్యార్థులు కీ బోర్డు అండ్ డ్రమ్స్ అద్భుతంగా వాయించడంతో భక్తిగీతాలు ఆలాపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, విశ్వనాథ్ గజ్రే, వినోద్ చౌగ్లే, రామ్‌సింగ్‌లు విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్. ఉద్యమ' కళా' కారులు తరలిరావాలి.

టియు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండమల్ల శ్రీనివాస్ .

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 24(క్రైమ్ మిర్రర్): తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ (టియుజెఏసి) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవం - తెలంగాణ ఆత్మగౌరవ నినాదంతో హైదరాబాద్ బషీర్ బాగ్ లో ఈనెల 28న నిర్వహిస్తున్న ఉద్యమ కళాకారుల ధూం ధాం బహిరంగ సభ కరపత్రాన్ని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టియు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండుమల్ల శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగాల తెలంగాణలో అమరుల త్యాగానికి గౌరవం దక్కలేదని స్వరాష్ట్రం కోసం అన్ని వదులుకొని ఉద్యమించిన ఉద్యమకారులకు ఉద్యోగం,ఉపాధి లేక రోడ్డున పడ్డ పరిస్థితిని చూస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు, కళాకారులకు అన్యాయం జరిగిందని పోరాడుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు మద్దతుగా నిలిచి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యమకారులకు కల్పించే అవకాశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సైతం పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెల్లల్లోనే ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చి రెండేళ్ల కలిసిన ఉద్యమకారులకు, కళాకారులకు ఇచ్చిన హామీలపై అతి,గతి లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉద్యమకారుల గౌరవాన్ని తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టాలన్నారు. ఆర్ గ్యారంటీలో భాగంగా



250 గజాల ప్లాటు ప్రకటించారు నెలకు గౌరవ వేతనమన్నారు,గుర్తింపు కార్డులు ఉద్యోగమన్నారు. ఉద్యమకారుల, కళాకారుల సమస్యలను విస్మరించి, అవమానపరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుడు ఖాయమన్నారు. ఈనెల 28న హైదరాబాద్ వేదికగా ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తామని తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, కళాకారులు పెద్ద ఎత్తున నెల 28న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బషీర్ బాగ్ తెలంగాణ బహిరంగ సభ కు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ, కళాకారులకు మద్దతుగా గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపన అధ్యక్షులు చిలువేరు అంజయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కట్ట గాలిభ్ రోషన్, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు వలిగొండ యాదయ్య, పుల్లమోని బిక్షపతి, కట్ట భౌరేష్, వలిగొండ శ్రీనివాసులు, గుండమల్ల లింగస్వామి, మందుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గ్రీన్ వుడ్ విద్యార్థులు

పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి



క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్:హన్మకొండ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించినటువంటి అండర్ 14 ఇయర్స్ ఖో-ఖో బాలుర మరియు బాలికల రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో కే. ప్రశాంత్ బాలికల విభాగంలో వి. అక్షర రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. వీరు ఈనెల 29, 30, 31 నాడు వికారాబాద్ లోని తాండూర్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అదేవిధంగా విద్యార్థులు వివిధ స్థాయిల్లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్. విద్యార్థులను అభినందించారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్ రాహుల్ శర్మ



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి: జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

## భేతనియా చర్చి లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ బేతనియ చర్చి లో సిజిఎం ఫౌండర్ పాస్టర్ పి జాన్ పాల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, మైనారిటీ కంటోన్మెంట్ మరియు మల్కాజ్గిరి ఇంచార్జి సంజీవరావు, పాస్టర్లు బెన్హర్ సత్తయ్య తో కలిసి కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ కాలనీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, బ్రహ్మయ్య చర్చి కమిటీ సభ్యులు ఇస్సాకు, క్రాంతి, యేనా, సంజు రాము దాసు కార్తీక్ జింక శ్రీనివాస్ ఇజ్రాయిల్ యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అభివృద్ధి కి కృషి:ప్రేమ్ కుమార్



క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని దొడ్డ బస్తీ లో 12 లక్షలతో రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఓపెన్ నాలా పై స్లాబ్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కోదూరు శ్రీనివాస్, కృష్ణ, హరి, పద్మ,రామారావు, వెంకటేశ్వరరావు, లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి,సత్యనారాయణ,సంపత్ రావు, కిషోర్, బ్రహ్మయ్య, రాము,రామకృష్ణ, వినయ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్గా... ప్రేమ్ సుందర్



మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా మునుగోడు నియోజకవర్గంలోని వెల్మకన్నే గ్రామానికి చెందిన ఆవుల ప్రేమ్ సుందర్ ను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు..ఆయనను లీగల్ సెల్ తో పాటు మానవ హక్కుల మరియు సమాచార చట్టాలకు చైర్మన్గా వ్యవహరించాలని వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రేమ్ సుందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ మరియు న్యాయవాదులు జి శ్రీనివాస్ చక్రవర్తి,ముక్కరం శ్రీను, కట్ట అనంతరెడ్డి, మామిడి బాలయ్య, వేములకొండ సత్తయ్య, గిరి లింగయ్య, పిట్టల సతీష్ లకు కృతజ్ఞతలు తెలిపారు..

## కేజీబీవీ మొగుళ్లపల్లిలో వీర్ బాల్ దివాస్ వ్యాసరచన పోటీలు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి (మొగుళ్లపల్లి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) హై స్కూల్లో వీర్ బాల్ దివాస్ 26 డిసెంబర్ ని పురస్కరించుకొని ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మల్లీశ్వరి సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చైతన్య వీర్ బాల్ దివాస్ యొక్క చారిత్రక ప్రాధాన్యతను విద్యార్థినీలకు తెలియజేయడం, బాలికలలో ధైర్యం, దేశభక్తి, త్యాగ భావనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. మహిళ సాధికారత కో ఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ పోటీల్లో విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొనాలని, దేశసేవ, విద్య విలువ, మహిళా సాధికారత, భేటీ బచావో భేటీ పడావో వంటి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థినీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శ్రీమతి జమున, మహిళా సాధికారత సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ ప్రపంచానికి గొప్ప పండుగ...

- మన మతంతో పాటు ఇతర మతాలను గౌరవిద్దాం...
- క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు...
- ప్రముఖ సంఘ సేవకులు గాలిపెల్లి కుమార్..



**కరీంనగర్, డిసెంబర్ 24(క్రైమ్ మిర్రర్):** క్రిస్టమస్ పండుగ సందర్భముగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మెగా ఔట్ స్టాండింగ్ బ్లడ్ డోనర్ గాలిపెల్లి కుమార్. ఈ సందర్భంగా సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం వంటి విలువలను బోధిస్తుందని అన్నారు. మత సామరస్యం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పండుగను అందరూ కలిసి జరుపుకోవడం మన రాష్ట్ర ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఒకే రోజు జరుపుకునే పండుగ క్రిస్టమస్ పండుగ అని తెలిపారు.

## హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ డి-నోటిఫికేషన్ కోరుతూ హెచ్ఎండిఏ అధికారులకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే వినతి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అమీర్పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో ఉన్న హెచ్ఎండిఏ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సర్పరాజ్ అహ్మద్, మరియు హెచ్ఎండిఏ సిపిఓ రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ వల్ల ప్రభావితమవుతున్న కాలనీలను డి- నోటిఫికేషన్ చేయాలని బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభావిత కాలనీల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ప్రజలు అనేక సంవత్సరాలుగా నివసిస్తూ ఉన్న ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ పేరుతో ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని స్పష్టం చేశారు. డి-నోటిఫికేషన్ కోరిన ప్రాంతాలు: గౌతమ్ నగర్ డివిజన్ - వీర్లాలగూడ సర్వే నెంబర్లు: 704, 705 (16-125 %ఱ 16-126/1) 754/3, 755/2 (15-70) 711 (16-84) 762/5 ఱ 763/7 %గౌతమ్ నగర్ డివిజన్ ప్రతీ పాదను 66 అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్ నుంచి తొలగించాలి అని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవన హక్కులను పరిరక్షించేందుకు ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే , అవసరమైతే ఈ అంశాన్ని ప్రభుత్వ స్థాయిలోనూ ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ , సంబంధిత కాలనీల ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి: సీపీ సుధీర్ బాబు

- డ్రగ్స్ వినియోగం మీద ఉక్కుపాదం
- మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు
- నూతన సంవత్సర వేడుకల్లో ఔట్ డోర్ ఈవెంట్లలో డీజే కు అనుమతి లేదు



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి బుధవారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ పరిధిలోని పబ్ లు, బార్లు, రెస్టారెంట్స్, ఫామ్ హౌస్ లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ గా జరుపుకోవాలని అన్నారు. ఆరోజు ఒక్క ప్రమాదం కూడా జరగకుండా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్, ఎస్ఓటి, షి టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఔట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్ లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని పేర్కొన్నారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా నిరోధించడానికి తమ షి టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామని ఈ సంధర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. పబ్ లు, బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయం లోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని, షాపులు, పబ్ లు, రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీ లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్ లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదని పేర్కొన్నారు. రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా మరియు ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి , ఎల్ బి నగర్ డీసీపీ అనురాధ, మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్, యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ , ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎస్బి డీసీపీ జి నరసింహారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని సందర్శించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు విషయంపై డాక్టర్ సిబ్బందిని ఆరోగ్య కేంద్రంలో సమస్యలు అడిగి తెలుసుకుంది. ఎంతోమంది మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం వస్తున్న తరుణంలో ఇలాంటి సమస్య లేకుండా చూసి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. మంచినీటి సౌకర్యము, నీటి సరఫరా సక్రమంగా లేక పోవటం. మీటింగ్ హాల్ లేకపోవడం ఫర్నిచర్ కొరత ఉండటం మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉండటం వల్ల అన్ని గదులను పరిశీలించి పైన ఉన్న వాటర్ ట్యాంకులను పరిశీలన చేసి ట్యాంక్ లోకి నీళ్లను ఎక్కించి వైద్యులకు, ప్రజలకు మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి వైద్యురాలు కు సిబ్బందికి హామీ ఇవ్వడం జరిగింది. మండల ప్రాంతంలో వివిధ గ్రామాల నుంచి తండాల నుంచి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యము కల్పించి తేలుకాటు కుక్కకాటు పాము కాటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులో ఉంచే విధంగా వైద్యులు నిరంతరం ప్రజలకు సేవలు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేశం, పట్నం బాలకృష్ణ, బల్గూరి శివ, కాంగ్రెస్





నాయకులు గునిగంటి రాజు గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేశం, ఎండి యూసఫ్ ఖాన్, ఈసం శివకుమార్, విడం సాయి కిషోర్, ప్రెస్ రిపోర్టర్ సింగం కృష్ణ, సాధక్ తదితరులు పాల్గొన్నారు.



## బోయ లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన

**సర్పంచ్ చిలకరాజు చందన రాజు**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామంలోని మర్రిగూడెం ఎస్సీ కాలనీలో బోయ లచ్చయ్య మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన గ్రామసర్పంచ్ చిలకరాజు చందన రాజు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సుక్క స్వామి, దేవాలయ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాజా అంజయ్య, చెర్ల మహేష్, కట్టెల మహేష్, సుక్క నర్సింహ్మ, కట్టెల లింగస్వామి, పంది లింగస్వామి, వడ్డేపల్లి గణేష్, కొలను మల్లేష్, కట్టెల రామస్వామి, వడ్డేపల్లి రాజు ,పంది రాకేష్, కట్టెల ప్రకాష్, పంది రాకేష్ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోజ్ బడ్స్ లో క్రిస్టమస్ వేడుకలు



**చౌటుప్పల్.డిసెంబర్ 24. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రోజ్ బడ్స్ పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు బేగం జానీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతాక్లాజ్, మేరీమాత వేషధారణలో పలువురిని అలరింపజేశారు. విద్యార్థుల నృత్యాలు, గానాలు, నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపల్ బేగంజాని క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించి విద్యార్థులకు చాక్లెట్లు పంచి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల వ్యాప్తంగా రాబోయే వారం రోజుల పాటు అన్ని గ్రామాల్లో పశువైద్య సిబ్బంది రెండు జట్లు గా "గొర్రెలు మరియు మేకలకు" నట్టల నివారణ మందులు వెయ్యడం జరుగుతుంది. కావున ఈ అవకాశన్ని రైతు సోదరులు వినయోగించుకోవాలని మండల పశువైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రములో బాగాంగా బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో దాదాపు 1200 గొర్రెలు మరియు 216 మేకలకు మందులు వేయడం జరిగిందనీ,పిట్లం మండల పశువైద్యాధికారి పి.సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమలో గ్రామ సర్పంచ్ మంజుల హన్మాండ్లు, పశువైద్య సహాయకురాలు సవిత,గణపతి, సిబ్బంది,గ్రామ రైతుసోదరులు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్‌గా స్వాతి కాంత్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా రమేష్ విజయం

- గ్రామ అభివృద్ధి కొరకై రేవంత్ రెడ్డి సోదరుడి కుమారుడిని కలిసిన పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్
- నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎనుముల శివ రెడ్డి
- కాంగ్రెస్ తరపున గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్‌గా జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా రమేష్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన వీరు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామ అభివృద్ధి కొరకై బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడి కుమారుడు ఎనుముల శివ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎనుముల శివ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతి కాంత్ రెడ్డి, రమేష్‌లు తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ



నాయకుల సహకారంతో పిల్లిగుండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఆరో వార్డు సభ్యుడు గుత్తి నాగమణి ఆనంద్, రాఘవేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

# పీహెచ్డీ పట్టా పొందిన సింగారం వాసి నకిరేకంటి సైదులు

**శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్థులు,,బంధువులు, యువత**

**మునుగోడు డిసెంబర్ 24 క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని సింగారం వాసి పీహెచ్డీ పట్టా పొందారు..సింగారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు నకిరేకంటి చిన్న నరసింహ మాణిక్యమ్మ దంపతుల కుమారుడు నకిరేకంటి సైదులు పీహెచ్.డి (డాక్టరేట్) పట్టాను విజయవంతంగా సాధించారు..ఆప్టిమైజేషన్ ఆఫ్ ఎలక్ట్రికల్ డిశ్చార్జ్ డ్రిల్లింగ్ ప్రాసెస్ పారామీటర్స్ ఫర్ ప్రెసిషన్ మైక్రో హోల్స్ ఇన్ సూపర్ని %జ%276 అనే పరిశోధన అంశంపై తన పీహెచ్‌డీ థీసిస్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఆటోనమస్), మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం లో విజయవంతంగా డిఫెండ్ చేశారు..ఈ పరిశోధనను అదే విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ డా. పి. లక్ష్మీనారాయణ గారి పర్యవేక్షణలో పూర్తి చేశారు. చిన్న గ్రామం నుండి ప్రయాణం ప్రారంభించిన సైదులు, బి.ఇ., ఎం.ఇ., పీహెచ్.డి విద్యను మొత్తం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఆటోనమస్), ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోనే పూర్తి చేయడం విశేషం. చిన్ననాటి నుండే చదువులో ప్రతిభ చూపిన ఆయన, కేంద్ర



మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సాధించినప్పటికీ, ప్రతిభ ఆధారంగా పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాన్ని పొందారు. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నల్గొండ లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో పాలిటెక్నిక్ లెక్చరర్ గా సేవలందిస్తున్నారు. పీహెచ్డీ పట్టా పొందడంతో గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన విజయంలో భాగస్వాములైన భార్య, కుటుంబ సభ్యులు, మిత్రులు, సహోద్యోగులు, అలాగే పాఠశాల దశ నుంచి ఉన్న ఉపాధ్యాయులందరికీ వారి ప్రేమ, సహకారం, మార్గదర్శకత్వానికి సైదులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రాబోయే మున్సిపల్ మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు సమైక్యంగా నుండి అన్ని స్థానాలను గెలుచుకునే విధంగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవులు దక్కుతాయని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని నియోజకవర్గంలో నాయకులు కోఆర్డినేషన్ తో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. నాయకుల మధ్య విభేదాలు లేకుండా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీ నాయకుల మధ్య వర్గ భేదాలుగా లేవని ఎమ్మెల్యే,ఎంపీ,డీసీసీ అధ్యక్షులు సమిష్టిగా ఉన్నామని మండల స్థాయి నుండి గ్రామస్థాయి వరకు కోఆర్డినేషన్ తో పనిచేయాలని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గుగులోతు కృష్ణ, జటంగి నాగలక్ష్మి, అనంతుల శ్రీనివాస్ మండల నాయకులు దరిపెల్లి వీరన్న, భూ రెడ్డి సంజీవరెడ్డి,పసుల అశోక్ యాదవ్,బద్దం ప్రశాంత్ రెడ్డి, కట్ట మల్లారెడ్డి, నకరికంటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





# సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే పోచారం

**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్లో బాన్సువాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు,ఉప సర్పంచులకు బుధవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,నాయకులు పోచారం సురేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని 137 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను పోచారం శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు మొత్తం 111 స్థానాలు గెలుపొందిన సర్పంచులకు,ఉప సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపి,గ్రామాల అభివృద్ధిలో ప్రధానపాత్ర గ్రామ సర్పంచులు,పాలకవర్గ సభ్యులదేనని,ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చాలని,గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో నమ్మకంగా సర్పంచులుగా,వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని,గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ [R&B] ఎంప్లాయిస్ ఫోరం,ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక

**ముఖ్యఅతిథిగా గుంటుపల్లి శ్రీనివాసరావు**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఈ రోజు ఖమ్మం నగరంలోని SE (R&B) సర్కిల్ కార్యాలయం , ఖమ్మం నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ రహదారులు మరియు భవనముల శాఖ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని ఖమ్మం సర్కిల్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ (R&B) ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనిట్ ఉపాధ్యక్షులు శ్రీ బి.శ్రీధర్ సింగ్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, (R&B)ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని. (R&B)శాఖ , ఖమ్మం జిల్లా ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి శ్రీ % ా% జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన (R&B) శాఖలో తెలంగాణ ఉద్యమం లో ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్- ప్రెసిడెంట్స్ యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోనార్, ప్రచార కార్యదర్శి,యర్రమళ్ళ శ్రీనివాసరావు రాధికా రెడ్డి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి, జిల్లా మహిళా నాయకులు విజయ, మృదుల,టీఎన్జీవోస్ నాయకులు యాకుబ్ పాషా, మహమ్మద్ రఫీ,(R&B) శాఖ



ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ (R&B)ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన అభ్యర్థుల పేర్లు అధ్యక్షుడు R.సూర్యనారాయణ సూపరింటెండెంట్ , SE (R&B) సర్కిల్ ఖమ్మం లో పని చేస్తున్నారు. కార్యదర్శి G. నరసింహారావు సీనియర్ అసిస్టెంట్ (ఆర్ అండ్ బి) డివిజన్ ఖమ్మం. అసోసియేట్ అధ్యక్షులు ఎం. డి . ఖాజా మియా ఉపాధ్యక్షుడు-1 Ch. ఈశ్వర్ ఉపాధ్యక్షుడు-II D. శ్రావణ్ కుమార్ ఉపాధ్యక్షుడు-III Sk.మహమూద్ ఉపాధ్యక్షురాలు (మహిళ) N. నాగమణి సెక్రటరీ G. నరసింహారావు సంయుక్త కార్యదర్శి-I B. శివ కృష్ణ నాయక్ సంయుక్త కార్యదర్శి-II T. శివ అరుణ్ కుమార్ సంయుక్త కార్యదర్శి-III B.V. మహేష్ కోశాధికారి V. ప్రకాష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి B. కిషోర్ చంద్ పబ్లిసిటీ సెక్రటరీ B. రవీందర్ స్పోర్ట్స్ సెక్రటరీ K. శ్రీను ఆఫీస్ సెక్రటరీ కుమారి B లహరిత ఈ.సి సభ్యుడు-I B. కిరణ్ కుమార్ ఈ.సి సభ్యుడు-II P. యుగంధర్ఈ.సి సభ్యుడు-III R. నాగేంద్రబాబు ఈ.సి సభ్యుడు K. శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కడ్తాల్ మహాపిరమిడ్ లో ఘనంగా ప్రతీజీ ధ్యాన మహాయాగం

**వేలాదిమంది తరలివస్తున్న ధ్యానులు**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ ఆధ్యాత్మిక సందేశాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. నాలుగో రోజు ధర్మదేవత అనే అంశంపై సందేశం విన్పించారు. ఈ సృష్టి మొత్తం ధర్మదేవతతో నడిపించబడుతుందని తెలిపారు. ధర్మాన్ని తెలుసుకున్న వారంత ధర్మదేవతగా తయారువుతారన్నారు. ఆధర్మాన్ని కొంత వరకు సహించడం కూడా ఒక ధర్మమని తెలిపారు. ధర్మదేవత కొంత వరకు ఆధర్మాన్ని సహిస్తుందని, అయితే మితిమీరితే శిక్షిస్తుందని స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరూ ధర్మంగా జీవించాలని కోరారు. అలాగే ప్రయోగం అనే అంశం గురించి వివరించారు. ఏది కూడా గుడ్డిగా నమ్మకూడదని ప్రయోగం చేసి నమ్మాలని సూచించారు.ప్రయోగం, అనుభవం, వ్యక్త పరిచడం అనే మూడు ద్వారా మనం పురోగతి చెందుతామని, వికాసం చెందుతామని తెలిపారు. మనం దేనిపైన అయితే దృష్టి పెడుతామో ఆదే లభిస్తుందని శ్రేయన్ దాగా



అన్నారు. ధ్యానంలో మనుసు ఎప్పుడైతే శూన్యమవుతుందో మనని మనం తెలుసుకోగల్గుతామన్నారు. బెంగళూరు పిరమిడ్ వ్యాలీ ఇంటర్నేషనల్ నిర్వాహకులు శ్రేయన్స్ దాగా ప్రీతీజీ ధ్యాన మహాయాగంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన ఆయన మనం అనవసరమైన వాటిపైన దృష్టి పెడుతూ మన ఎనర్జీని కోల్పోతున్నామని తెలిపారు. మనం దేనిపైన అయితే దృష్టి పెడుతామో ఆదే జరుగుతుందని వివరించారు. కష్టాలు, సవాళ్లు వస్తే ఆందోళన చెందకుండా పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. మనం ఏదైన ఇతరుల నుంచి ఆశించి ఆది లభించకపోతే మనలో వ్యతిరేక ఆలోచనలు పెరుగుతాయని అందుకే ఎవరి నుంచి కూడా ఏది ఆశించకూడదని స్పష్టం చేసారు.



### సంగీతా కళాకారుడు సంజయ్ సింగికి సన్మాన కార్యక్రమం

తన సంగీత నాధ్య ధ్యానంతో ధ్యానులను విశేషంగా అలరిస్తున్న సంగీతకళాకారుడు సంజయ్ సింగి బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఫౌండర్ బుద్ద సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్రశేఖర్, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

### పీఎంసీ క్యాలెండర్, ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

పత్రీజీ ధ్యాన మహాయాగంలో పీఎంసీ న్యూఇయర్ క్యాలెండర్ ను మాస్టర్ శ్రేయన్స్ దాగా చేతుల మీదుగా ఆవిష్కరించారు. 8 సంవత్సరాల పీఎంసీ చరిత్రపై రూపొందించిన పీఎంసీ సావనీర్ ను ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ధ్యానమాతృత్వం పుస్తకం సంగీతకళాకారుడు సంజయ్ కింగి ఆవిష్కరించగా, పత్రీజీ ధ్యానమృతం పుస్తకాన్ని విజయభాస్కర్ రెడ్డి విడుదల చేసారు. బాలవికాస్ సాంగ్ ను ఆవిష్కరించారు.



# శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ నాకాబంది

❏ మద్యం సేవించి డ్రైవింగ్‌కు చెక్....రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ చర్యలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 25 న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం మంచిర్యాల జోన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ఒకేసారి నాకాబంది లో భాగంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాల రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు,సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది.నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు



కేసులు నమోదు చేసి,జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు,వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. రామగుండం కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రక్రియను రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి, ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని మంచిర్యాల జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పదేళ్లపాటు పాలమూరు ప్రాజెక్టును పాతరేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణకు గుండెకాయ వంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేష్, జాగృతి సీనియర్ నాయకులు చలసాని విష్ణుమూర్తి, నాగని ప్రకాశ్ తో కలిసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో నీళ్లు మొదటి అంశం, కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమిలేదని బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఅరఎస్ పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని, ఇప్పుడు నిద్రలేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల



పథకంపై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని, బిఆర్ఎస్ బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని, కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.

# గ్రీన్ గ్రోవ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**చౌటుప్పల్.డిసెంబర్ 24. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల పట్టణం కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి ఏసుక్రీస్తు శాంతి సందేశం సారాంశాన్ని తెలియపరిచారు. చిన్నారులు దేవతల వేషధారణలో ఆకట్టుకున్నారు. పశువుల కాపరులు, ఏసుక్రీస్తు, మరియమాత, ఆనాటి యూదుల రాజుల వేషధారణలు చూపరులను ఆకర్షించాయి. చిన్నారి విద్యార్థినులు శాంతా క్లాజ్ రూపంలో వచ్చి తోటి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు.పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన్నాని పురస్కరించుకొని చేసుకొనే ఈ పండుగ సందర్భంగా క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని భారతదేశం అన్ని మతాలను ఆదరిస్తుందని తెలియ



చేసారు. అన్ని మతాల సారము కూడా భగవంతుని చేరుకోవడానికి మార్గాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిత్ర ఫౌండేషన్ -2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** సమాజానికి ఉపయోగపడే ఉద్దేశంతో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ బుధవారం మున్సిపల్ కార్మికుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో ప్రజలకు అవసరమైన సమాచారం, అత్యవసర ఫోన్ నంబర్లు పొందుపరచడం జరిగిందన్నారు. కార్మికుల సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీకాంత్ నేత, మున్సిపల్ కార్మికులు, మిత్ర సభ్యులు రవుఫ్ ,వెంకటేశ్, రమేష్, కార్తిక్, తరుణ్, శ్రీకాంత్ గౌడ్, మల్లేష్, జిలానీ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో క్రిస్మస్ సంబరాలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 25 న్యూస్:** గాయత్రి విద్యానికేతన్ లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ యొక్క ప్రత్యేకత, విశిష్టతలను ఉపాధ్యాయిని సోమిని పిల్లలకు వివరించారు. పిల్లలచే వివిధ నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు యేసు ప్రభువు జననం, ఆయన బాల్యం మరియు క్రిస్మస్ వేడుకల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ , కరస్పాండెంట్ రజనీ దేవి , ప్రిన్సిపల్ విజయ్ ప్రియాంక , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యానికేతన్ ను క్రిస్మస్ సంబరాలు గాయత్రి విద్యానికేతన్ లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ యొక్క ప్రత్యేకత, విశిష్టతలను ఉపాధ్యాయిని సోమిని పిల్లలకు వివరించారు. పిల్లలచే వివిధ నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు యేసు ప్రభువు జననం, ఆయన బాల్యం మరియు క్రిస్మస్ వేడుకల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ , కరస్పాండెంట్ రజనీ దేవి , ప్రిన్సిపల్ విజయ్, ప్రియాంక , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విజ్ఞానవంతులుగా ఎదగాలి


- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి
- డ్రీమ్‌ల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్



**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు అన్ని రంగాల్లో పాలుపంచుకున్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బైరాగిగూడలోని డ్రీమ్‌ల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను సందర్శించి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకోని ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చంద్రశేఖర్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎల్బీనగర్ చౌరస్తాలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ

- మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



**ఎల్బీనగర్ డిసెంబర్ 24 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** భారత రాజకీయ చరిత్రలో చిరస్మరణీయుడు ట్వన భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ ఎల్బీనగర్ చౌరస్తాలో మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుంది అని మనసురాబాద్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, తెలంగాణ బిజెపి చీఫ్ ఎస్ రామచంద్రరావు, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ లు పాల్గొంటారు అని ఆయన అన్నారు. దేశానికి సేవ, ప్రజాస్వామ్యానికి విలువలు, రాజకీయాలకు నైతికతను అందించిన మహనీయుడి విగ్రహావిష్కరణకు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు మరియు బిజెపి పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నరసింహారెడ్డి కోరారు.

## హైదర్షాకోట్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ అన్నారు. హైదర్షాకోట్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రౌండ్ టేబుల్ సంస్థల ఆధ్వర్యంలో నిర్మించనున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. తమవంతు సహకారాలు సైతం ఎల్లప్పుడు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి సీతక్క

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బొచ్చు వెంకన్న,సమత దంపతుల కుమార్తె విజేత నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి,రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈరోజు ఎల్బీనగర్ చౌరస్తాలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ

- ముఖ్య అతిథిగా తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎస్ రామచంద్ర రావు కు ఆహ్వానము



**ఎల్బీనగర్ డిసెంబర్ 24 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఎల్బీనగర్ చౌరస్తాలో ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు భారతర త్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి చీఫ్ ఎస్ రామచంద్ర రావు ను ముఖ్య అతిథిగా హాజరు కావాలి అని ఆహ్వానించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ ప్రబారి, ఎల్బీనగర్ బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి సామ రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, నాగోల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్, కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి వగ్గల సురేందర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ సర్కిల్‌లో ట్రాఫిక్ సమస్యపై చర్యలు తీసుకోని ఇబ్బందులను తొలగించాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ సర్కిల్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ కోరారు. బుధవారం సమస్యపై అధికారులతో కలిసి పర్యటించి సమీక్షించారు. రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుందన్నారు. ప్రధానంగా సెక్రటేరియట్ కాలనీ, సాయిరాం కాలనీ కూడలి వద్ద ఒక వైపు వైన్స్, హోటల్, బార్‌లు, పాన్ డబ్బాలు మరోపక్క హాస్పిటల్, రేణుక ఎల్లమ్మ దేవాలయంతో పాటు చిరువ్యాపారాలు డబ్బాలు, విద్యుత్ సరఫరా చేసే కరెంట్ పోల్‌లు కరెంట్ పోల్స్ ఈ జంక్షన్‌లో ఆటంకంగా ఉన్నాయన్నారు. దీంతో రద్దీ సమయాలలో అత్యవసర సేవలు అయిన అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు కూడా రాలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. తరచూ తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదురుతున్న క్రమంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ప్రస్తుతం పరిష్కార మార్గంలో ఆ ప్రాంతంలో ఉన్న కొన్ని ఎలక్ట్రికల్ పోల్స్ పక్కకు జరిపి, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయకుండా ఫ్రీ లెఫ్ట్ టర్న్‌కి అనుకూలంగా చర్యలు చేపట్టాలని సర్కిల్ అధికారి శివసాయి, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏఈ సంతోష్‌లను కోరారు. అందుకు సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ప్రతినిధి బుద్దోలు ముత్యాలు, నాయకులు కుంభగళ్ల ధనరాజ్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబురావు, చెరుకూరి బాలాజీ, బిందు, శ్రీధర్, దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డ్ మెంబర్ల సన్మాన సభ





**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని ఎస్ఎంబీ ఆల్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా ఈ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ....“మనందరి ఐక్యత,సమిష్టి కృషితో 111 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించగలిగాం.ఇది మన బలానికి నిదర్శనం.రాబోయే ఏ ఎన్నికలైనా మనమంతా ఒక్కటిగా నిలబడాలి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు గానీ,కాంగ్రెస్‌లోని మరో వర్గానికి చెందిన ఏనుగు రవీందర్ రెడ్డి గానీ స్థానికులు కారు.మనం ఇక్కడే ఉంటాం,వాళ్లు ఎన్నికల సమయానికి వచ్చి వెళ్తారు.అలాంటి వారిని నమ్మవద్దు.వచ్చే ఎన్నికల్లో మనమే బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి”అని పిలుపునిచ్చారు.మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ....“మన పోచారం శ్రీనివాస్ రెడ్డి బలగం బలపరిచిన అభ్యర్థులను ప్రజల ఆశీర్వాదంతో గెలిపించుకున్నాం.పోచారం కుటుంబం చేసిన అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు.కేటీఆర్ మా నాన్నపై మాట్లాడితే జాగ్రత్తగా ఉండాలి.మా కుటుంబం మచ్చలేని కుటుంబం.ప్రజల కోసం పార్టీ మారవచ్చు కానీ స్వార్థం కోసం కాదు.మా గురించి మాట్లాడే ముందు ఆలోచించాలి” అని హెచ్చరించారు.బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....“మన అభివృద్ధిని తట్టుకోలేకనే కొందరు తప్పుడు విమర్శలు చేస్తున్నారు.నేను మచ్చలేని నాయకుడిగా,ఎలాంటి అవినీతి మచ్చలు లేకుండా పని చేస్తున్నాను.నా ఆలోచన అంతా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే.దోచుకోవాలనే ఉద్దేశం నాకు లేదు.ఇకపై ప్రతి సర్పంచ్ గ్రామాభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలి.బోర్లు,తాగునీరు,రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి.మంచి పనులు చేస్తే ప్రజల్లో మంచి పేరు వస్తుంది” అని సూచించారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ....“సర్పంచ్‌లు ఎన్నికైన తర్వాత గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి.పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి.మీ గ్రామాల అభివృద్ధికి నా సహకారం,నా కృషి ఎల్లవేళలా ఉంటుంది” అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు,మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 24 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం, మానసిక ధైర్యం అందేలా చూడాలని సూచించారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుడైస్ (%ఖణ×ూజు%) సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మోరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్‌లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపరింటెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మహా ఎడిటింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమావతిపేటలోని బేతేస్తా ప్రార్థన మందిరంలో జరిగే క్రిస్మస్ వేడులకు రాజేంద్రనగర్ సీఐ ముత్తుయాదవ్‌కు ఆహ్వానం

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన ముత్తుయాదవ్‌ను, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డిలను జై భీమ్ జై రామ్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో వారిని కలిసి ఘనంగా సన్మానించారు. ప్రేమావతిపేట గ్రామంలోని బేతేస్తా ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలకు గురువారం హజరుకావాలని వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ శంకరయ్య, తంగడిపల్లి భాస్కర్, సునిగంటి యాదయ్య, కవ్వగూడెం హరినాథ్, గోల్కొండ లేవిరాజ్, గోల్కొండ ఉపేందర్, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్, ఎడ్లకాడి అనిల్‌కుమార్, రాకేష్, ఎరుకలి పవన్ తదితరులున్నారు.

## పీరంచెరువులో మంచినీటి సమస్యపై అధికారులు చోరవ చూపాలి

**బండ్లగూడ జాగీరు సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు**



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చోరవ చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని బండ్లగూడ జాగీరు సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు అన్నారు. పీరంచెరువులో మంచినీటి కోరత అధికంగా ఉండడంతో మంచినీరు సరిగ్గా రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఖాళీ బిందలతో కాలనీలోని రోడ్డుపైకి వచ్చిన మహిళలు, ప్రజలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత అవస్తలు పడుతున్నా అధికారులకు కనిపించడం లేదా అన్నారు. వెంటనే మంచినీటి సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, రాజ్‌కుమార్, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**-ఎంజేపీటీ ప్రిన్సిపల్ టి శ్వేత**



**చౌటుప్పల్.డిసెంబర్ 24. క్రైమ్ మిర్రర్ :** క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మలక్పేట్ అండ్ కార్వాన్ పాఠశాల ప్రిన్సిపాల్ టి శ్వేత తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో తుర్కపల్లి లోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి అండర్- 14,17,19 క్రీడల్లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ విద్యార్థులు అండర్ 14 విభాగం లో ఖో ఖో ప్రథమ బహుమతి పొందారు. ఈ జట్టులో కార్వాన్ మలక్ పేట్ చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ టి శ్వేత తెలిపారు. అండర్-14 విభాగం లో ఉమేష్ 100 మీటర్స్ లో రాష్ట్ర ద్వితీయ స్థానం, అండర్ 17 విభాగం లో టి. అరుణ్ 1500 మీటర్స్ లో స్టేట్ రెండో స్థానం, 800 మీటర్స్ లో మూడో స్థానాలు పొందినట్లు తెలిపారు. విద్యార్థులను హైదరాబాద్ ఏ.జీ.వో కే. వెంకట్ రావు, హైదరాబాద్ ఆర్.సి.ఓ గౌతమ్ కుమార్ రెడ్డి, మలక్పేట, కార్వాన్ పాఠశాల ప్రిన్సిపల్ టి. శ్వేత అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడాకోటలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. అంతేకాక ఉన్నత చదువుల కోసం క్రీడా సర్టిఫికెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ వి. హరి కుమార్, బి డబ్ల్యు ఎండీ అజార్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎస్పి హేమంత్ కుమార్, ఎం.సతీష్ లు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి పనులకు పక్కా ప్రణాళికతో ముందు వెళ్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని గ్రామంలో భూగర్భ డ్రై నేజీ స్ట్రామ్ వాటర్ నీరు బందావన్ కాలనీ, టాటానగర్, ప్రగతి కాలనీ నుంచి వచ్చే డ్రై నేజీ నీటి సమస్య వల్ల చాలా రోజుల నుంచి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆయన దష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా సీవరేజ్ పైపులైన్ వ్యవస్థ స్ట్రీమ్ వాటర్ నుంచి వచ్చే వాటర్ పైపులైన్ వ్యవస్థ సరిపడ లేనందువల్ల డౌన్ ప్రాంతంలో ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వివరించారు. ఈ మేరకు బుధవారం జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవరేజ్ పైపులైన్, స్ట్రోమ్ వాటర్ లైన్ సరిపడి మూల్యంతో నూతన పైపులైన్ కోసం ఎస్టిమేషన్ ప్రాధిపదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పైపులైన్ వెళ్లే దారిలో సంబంధిత బస్తీ వాసులతో చర్చించి నూతన పైపులైన్ పనులు ప్రారంభం అవుతాయి పనుల ప్రణాళిక పై బస్తీ వాసులతో చర్చించడం జరుగుతుందన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి పైపులైన్ వేసే దారిలో ప్రై వేటు ల్యాండ్ వారితో చర్చించి సమస్యపై పూర్తి అవగాహన కల్పిస్తూ వారితో చర్చలు జరపడం జరుగుతుందన్నారు. సానుకూలంగా స్పందిస్తూ ప్రజల కోసం బస్తీ అభివద్ధిలో భాగంగా పంచుకోవాలని తెలిపారు. వీలైనంత తక్వరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తామని కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు పాండుయాదవ్, రావుల భాస్కర్, మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, కొవ్వకుల బాబు, రాముయాదవ్, పుండర్‌యాదవ్, జైరామ్, సి. హెచ్.దాస్, భిక్షపతి, ఎన్ను శంకర్‌రెడ్డి, నర్సింహ్మా, మొగులైయ్యా, జీహెచ్‌ఎంసీ అధికారులు ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి సూపర్‌వైజర్ లోక్‌నాథ్, రఘునాయక్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీర బాలల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి.

**క్రైమ్ మిర్రర్, పెగడపెల్లి:** గాంధీ,నెహ్రూల జయంతులు వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26 న వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి బాల బాలికల్లో విద్యార్థులలో యువతలో దేశభక్తి దైవభక్తి పెంపొందింపజేయాలని వీర్ బాల దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఔరంగాజేబు పరిపాలన కాలంలో 1704 సంవత్సరంలో డిసెంబర్ 26వ తారీకున సిక్కుల పదవ మత గురువైన గురు గోవింద సింగ్ కుటుంబాన్ని వజీర్ ఖాన్ అనే ముస్లిం సైన్యాధిపతి తన సైన్యంతో బంధించి ముస్లిం మతం స్వీకరించినట్లయితే మాత్రమే వారిని ప్రాణాలతో వదిలిపెడతామని లేకుంటే హింసించి చంపేస్తామని బెదిరిస్తే

గురు గోవిందు సింగ్ చిన్న కుమారులు అయినా ఇద్దరు బాలలు తొమ్మిది సంవత్సరాల వయసు గల జోరావర్ సింగ్ ఆరు సంవత్సరాల వయసు గల ఫతేసింగ్ నవ్వుతూ మా ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మతం మారబోమని గంభీర స్వరంతో మతం మారడానికి నిరాకరించినందున వారిని ప్రాణాలతో ఉండగానే గోడ కట్టించి సమాధి చేయించాడని మతం మారడాన్ని నిరాకరించి వీర మరణం పొందిన ఆ బాలల స్మారకార్థం మన ప్రియతమ ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ గారు డిసెంబర్ 26ను జాతీయ వీర బాలల దినోత్సవం గా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తరఫున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి ఎన్నో వీర చరిత్ర కలిగిన ఘట్టాలను కాంగ్రెస్ పార్టీ మరుగున పడేసిందని అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ మొగలుల ఔరంగాజేబు అక్బర్ ల పేరిట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్పించి తప్పుడు చరిత్రను విద్యార్థి దశ నుండి విద్యార్థుల మస్తిష్కంలోకి పుస్తకం రూపంలో ఎక్కించారని దుయ్యబట్టారు.



## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ సాధన స్కూల్ విద్యార్థికి ప్రథమ స్థానం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండ లో నిర్వహించిన 53 వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో సైన్స్ ఫెయిర్ లో ఏడు అంశాలలో ఒకటైన గణిత నమూనా అంశానికి ప్రథమ బహుమతి వచ్చి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైందని ఈ ప్రథమ బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి మరియు ఏడీ ప్రశాంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. అని పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి ప్రధానోపాధ్యాయురాలు అయిన జిట్ట సంగీత పేర్కొన్నారు, ప్రథమ బహుమతికి ఎంపికైన ప్రయోగం నో యువర్ హైట్ మీ ఎత్తు తెలుసుకో దీనిని ప్రదర్శించిన విద్యార్థి ఏ శశాంక్ రెడ్డి 9 వ తరగతి గైడ్ టీచర్ ఎం వెంకటరెడ్డి గణిత ఉపాధ్యాయుడు వీరి ఇద్దరిని పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు, మరియు తోటి ఉపాధ్యాయులు రవి, స్వప్న,భవానీ,సల్మా తదితరులు అభినందించారు.

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీలలో పర్యటన

**లక్ష్మీగూడ సింధూర కాలనీలో పర్యటించిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రాఘవేందర్‌యాదవ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు బస్తీలలో విస్తృతంగా పర్యటిస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రాఘవేందర్‌యాదవ్ అన్నారు. బుధవారం లక్ష్మీగూడ గ్రామంలోని సింధూర్ కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై విన్నవించిన పట్టించుకునే నాధుడే లేదని మొరపెట్టుకుంటున్నారన్నారు. హౌసింగ్ బోర్డును ఆనుకోని ఉన్న సింధూర్ కాలనీకి కలుపుకోని రోడ్డు వేయాలని, హౌసింగ్ బోర్డు సింధూర కాలనీ మధ్య ఉన్న స్ట్రీట్‌లైట్స్ వెలగడం లేదని వాటికి వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. ఓపెన్ మురికి కాలు వల్ల చిన్న పిల్లలు అందులో పడిపోవడం, రాత్రివేళల్లో పలు వాహనాలు మురికి కాలువను గుర్తించలేక అందులో పడిపోతున్నాయన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మైసిరెడ్డి, రవీందర్‌యాదవ్, క్రిష్ణముదిరాజ్, భరత్, నాగరాజు, జనార్ధన్‌రెడ్డి, బసవరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

